# Dravidian University Students Selected for C.M Cup Tournament

తేది: 21.10.2018

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయాల్లో నిర్వహిస్తున్న సిఎం కప్ పోటీలకు ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి షటిల్ బ్యాడ్మింటన్ జట్టు, కోకో జట్టులు పాల్గొంటాయని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు తెలిపారు. 23, 24వ తేదీల్లో సిఎం కప్ పోటీల్లో భాగంగా ఎస్.వి.వెటర్నరీ విశ్వవిద్యాలయంలో ద్రవిడ వర్సిటీ జట్టు పాల్గొనడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఎస్.వి.యూనివర్సిటీలో 22, 23వ తేదీల్లో కోకో పోటీల్లో ద్రవిడ వర్సిటీ జట్టు పాల్గొనడం జరుగుతుందన్నారు. దీంతో పాటు ఈ నెల 25, 26, 27వ తేదీల్లో ఎస్.వి.యూనివర్సిటీలో నిర్వహించే జోనల్ పోటీల్లో సైతం ద్రవిడవర్సిటీ కోకో జట్టు పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ జట్టులోని సభ్యులతో కరచాలనం చేసి పోటీల్లో గెలుపొంది రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డా.మాధవనాయుడు, ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ నవీన్, ఆచార్య ఎస్.కరీముల్లాలు పాల్గొన్నారు.



